www.aksharadarbar.com
శనివారం 26, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :223 | పేజీలు : 07 | వెల : 05

ఫిబ్రవరి 12 నుంచి మినీ మేడారం..

నాలుగు రోజులపాటు జాతర

తాడ్వాయి మండలం మేడారంలో మినీ జాతర తేదీలను ఖరారు చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుండి 15 వరకు నాలుగు రోజులపాటు జాతర జరగనుంది. ఈమేరకు శనివారం మేడారంలో సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు సమావేశమై మినీ మేడారం జాతర తేదీలను నిర్ణయించారు. ఫిబ్రవరి 12 (బుధవారం) నుండి 15 వరకు నాలుగు రోజులపాటు వైభవంగా జాతరను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకోవాలని వడ్డెలు కోరారు.

— అక్షరదర్బార్, ములుగు

05

ఇష్టారాజ్యం

- ట్రైసిటీలో పుట్టగొడుగుల్లా ప్రైవేట్ క్లినిక్‌లు, ల్యాబ్‌లు, ఫిజియోథెరపీ సెంటర్లు ..
- ప్రభుత్వ అనుమతులు లేకుండానే యథేచ్ఛగా నిర్వహణ
- అర్హతలు లేకున్నా వైద్యులుగా చెలామణి
- వరంగల్‌లో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారుల తనిఖీలు
- శివనగర్‌లోని హెల్త్ లైన్ డయాగ్నొస్టిక్ సెంటర్, ఖిలా వరంగల్‌లో ఆర్ఎంపీ క్లినిక్ సీజ్

05

ప్రత్యేక యాప్..

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం అందుబాటు లోకి..
- హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

05

అక్రమార్కులపై వేటు

- నలుగురు పోలీసు అధికారుల సస్పెన్షన్
- ఉత్తర్వులు జారీచేసిన మల్టీ జోన్ వన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి
- కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కలకలం

05

భూమి చట్టాల నిపుణుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు

2 దశాబ్దాలకుపైగా అపార అనుభవం

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కమిటీలకు, నీతి ఆయోగ్ ల్యాండ్ టాస్క్ ఫోర్స్ నిపుణుల కమిటీకి న్యాయ సలహాలు

మట్టి పరిమళం

భూమి సునీల్



మేక సునీల్‌కుమార్... ఈ పేరు చాలా మందికి తెలియకపోవచ్చు. కానీ, భూమి సునీల్ అంటే తెలుగు రాష్ట్రాల్లో తెలియని రాజకీయ నాయకులు, రెవెన్యూ అధికారులు ఉండరంటే ఆశ్చర్యం, అతిశయోక్తి లేదు. అడ్వొకేట్‌గా, ప్రత్యేకించి భూమి చట్టాల నిపుణుడిగా ఆయన దేశవ్యాప్తంగా పేరుపొందారు. లీగల్ ఎంపవర్మెంట్ అండ్‌అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ (లీఫ్స్)కు అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. సాధన అకాడమీ ఆఫ్ ఇంపరేటివ్ లా అండ్ లైఫ్ స్కిల్స్ (సెయిల్స్) డైరెక్టర్‌గా, గ్రామీణ న్యాయ సంస్థ అయిన ల్యాండ్ అండ్ అగ్రికల్చరల్‌లాస్ ప్రాక్టీషనర్స్ (లాప్) వ్యవస్థాపకుడిగా, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా అనుబంధ ప్రొఫెసర్‌గా, గ్రామీణ న్యాయపీఠం సభ్యుడిగా, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి కమిటీ మెంబర్‌గా బహుళ పాత్రలు పోషిస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి సునీల్ రెండు దశాబ్దాలుగా భూమి, వ్యవసాయ చట్టాలు, ప్రభుత్వ పాలసీల ద్వారా చేసిన కృషితో విశేషానుభవం గడించారు. ఆటుపోట్లను ఎదుర్కొంటూ, ఆర్థిక సమస్యలు అధిగమిస్తూ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామం నుంచి హైదరాబాద్ దాకా సునీల్ సాగించిన ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం. మరెందరికో ఆదర్శప్రాయం.

— అక్షర దర్బార్, వరంగల్ ప్రత్యేక ప్రతినిధి

- గ్రామీణ పేదలకు ఉచితంగా సర్వీసులు
- కమ్యూనిటీ పారా లీగల్ కార్యక్రమంతో పది లక్షలకుపైగా పేద కుటుంబాలకు భూమిపై హక్కులు ..
- ధరణి కమిటీలో మెంబర్‌గా అత్యంత కీలక పాత్ర
- తాజాగా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా నియామకం
- అయ్యగారిపల్లి నుంచి హైదరాబాద్ దాకా స్ఫూర్తిదాయక ప్రస్థానం
- మేక సునీల్ కుమార్ పై అక్షర దర్బార్ ప్రత్యేక కథనం..

- లోపలి పేజీల్లో

అక్రిడిటేషన్ కార్డుల మంజూరుపై చర్చ

07

మంత్రివర్గం కీలక నిర్ణయాలు

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.ములుగులో గిరిజన యూనివర్సిటీ 250 ఎకరాలు భూమి కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) పరిధిని పెంచాలన్న ప్రతిపాదనకు పచ్చజెండా ఊపింది. అదేవిధంగా ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసేందుకు ఓకే చెప్పింది. వీటితోపాటు.. రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు సైతం కేబినెట్ ఆమోదం తెలిపినట్లు సమాచారం.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మాజీ ఎంపీపీ పరామర్శ..

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలంలోని పెద్ద కోడేపాక గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పెంచాల ఆగయ్య జనగామ దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు,ఆగయా ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ లత– లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మారెపల్లి మోహన్,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి

పత్తి పంటను పరిశీలిస్తున్న సిబ్బంది

మైలారంలో పత్తి క్షేత్ర ప్రదర్శన

అక్షరదర్బార్, గణపురం : అజిత్ కంపెనీ వారు అజిత్ 900 బిజీటు అనే కొత్త రకంపై భూపాలపల్లి జిల్లా గణపురం మండలం మైలారం గ్రామానికి చెందిన బీ మొగిలి పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కంపెనీ ఏరియా మేనేజర్ టీ సురేష్ మాట్లాడుతూ.. అజిత్ 900 అనే రకం ఏపుగా పెరిగి బరువైన పెద్ద కాయలను కలిగి ఎక్కువ కాస్తుందని, పత్తి తీయడం కూడా సులువుగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డీఎంసీ హెచ్ శ్రీనివాస్, జి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సెటిల్మెంట్స్ @ గంగారం ఎక్స్ రోడ్

- ప్రభుత్వ భూముల్ని సెటిల్ చేస్తున్న వైనం
- ఆ ప్రాంతం లో చక్రం తిప్పుతున్న అక్రమార్కులు
- అక్రమ నిర్మాణాలకు కేంద్రంగా ఎక్స్ రోడ్డు
- సెటిల్మెంట్స్ రాజాల హల్చల్
- వత్తాసు పలుకుతున్న అధికారులు

అక్షర దర్బార్,కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగారం ఎక్స్ రోడ్డు అనేది గతంలో పెద్దగా ఎవరికీ తెలియని అనామక ప్రాంతంగా ఉండేది.అదస్సలే గ్రామమే కాకపోయిన ప్రస్తుతం గంగారం ఎక్స్ రోడ్డనేది ప్రతి ఒక్కరి నోట వినబడుతున్న హాట్ టాపిక్ సెంటర్ .మల్హర్,కాటారం,మహదేవపూర్ మండలాలకు వెళ్లడానికి అనుసంధానంగా గంగారం ఎక్స్ రోడ్డనేది అనువైనదిగా ఉండగా ఈ ప్రాంతంలో ఆయా ప్రాంతాలకు చెందిన గ్రామస్తులు వచ్చి వివిధ వ్యాపార సముదాయాలను ఏర్పరుచుకుని ఇళ్లను సైతం నిర్మించుకుని జీవిస్తున్నారు.ఈ క్రమంలో గంగారం ఎక్స్ రోడ్డు అనేది సెపరేట్గా చిన్నపాటి పట్టణంగా విరాజిల్లుతుండగా దీని కేంద్రంగా సెటిల్మెంట్స్ తో పాటు అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్న తీరు చర్చనీయాంశమవుతున్నది.కాగా పట్టించుకోవాల్సిన ఆయా శాఖల అధికారులు కాస్తా ఆ చుట్టు అక్రమార్కులు ఇచ్చే ధన దాహానికి దాసోహమవుతన్నారనేది ఓపెన్ టాక్.దీన్నే ఆసరాగ తీసుకుంటున్న చుట్టు ప్రక్క గ్రామాల అక్రమార్కులు చక్రం తిప్పుతున్నట్లుగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

దర్జాగా అక్రమ నిర్మాణాలు

ఓ వైపు ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతుండగా వాటి పరిరక్షణకై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల తీరు బూడిదలో పోసిన పన్నీరు అనే చందంగా మారుతున్నది. రెవెన్యూ,పంచాయితీ రాజ్ శాఖల అధికారుల కనుసన్నల్లోనే అంతా జరుగుతుండగా ఇందుకు గానూ వారికో సెపరేట్ రేట్ ఉంటుందనేది అందరికీ తెలిసిన విషయమే.ఇక్కడో విషయమేమిటంటే ప్రత్యేక అధికారిగా సంబంధిత రెవెన్యూ శాఖకు చెందిన అధికారే ఉండడం గమనార్హం.ఎవరైనా గూడు నీడ లేని నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే క్షణాల్లో వాలి చర్యలు తీసుకునే ఆయా శాఖల అధికారులు కాస్తా దేవరాంపల్లి గ్రామం నుండీ మొదలుకుని గంగారం ఎక్స్ రోడ్డు వరకు కొందరు బడాబాబులు దర్జాగా ఇళ్లు నిర్మించుకుంటుండగా వారికి సపోర్ట్ చేస్తున్నరనే వాదనలు అంతటా వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఏమైనా గొడవలు
జరిగితే చట్టంతో సంబంధం లేకుండా వైట్ కాలర్స్ అనే సెటిల్మెంట్ రాజాలను రంగంలో దింపి పంచాయితీలు చేపిస్తారనే ఆరోపణలున్నాయి.

సెటిల్మెంట్ రాజాల హల్చల్

దేవరాంపల్లి,రేగులగూడెం,గంగారం ఎక్స్ రోడ్డు,రైస్ మిల్లు,డాంబర్ ప్లాంట్ పరిధిలో వందల ఎకరాల అసైన్డ్ ల్యాండ్స్ గా ఉండగా వాటిని కొందరు బడాబాబులు అండదండలతో సెటిల్మెంట్ రాజాలు సెటిల్మెంట్స్ చేస్తూ పబ్బం గడపుకుంటున్నారు.ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూములని అప్పటి ప్రభుత్వాలు దళితులకు కేటాయించగా గంగారం ఎక్స్ రోడ్డు ప్రధాన కేంద్రంగా మారుతుందనే ముందే పసిగట్టిన అక్కడి బడా బాబులు డబ్బులని ఎరగా చూపించి కాజేసిన తీరు అనిర్వచనీయమనే చెప్పుకోవచ్చు. ఈక్రమంలో దళితుల భూములకు సంబంధించిన వారసులు ఎవరైనా ప్రశ్నించినట్లయితే ఆయా ప్రాంతాలకు చెందిన వైట్ కాలర్స్ అనే సెటిల్మెంట్స్ రాజాలను బరిలోకి దింపుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.దీంతో చేసేదేం లేక సదరు బాధితులు వారి భూములని తక్కువ రేటుకి బడాబాబులకు అప్పగించడంతో పాటు సెటిల్మెంట్ రాజాలకు మినిమం ఫీ జు చొప్పున లక్షల్లో చెల్లించడం ఆ ప్రాంతంలో పరిపాటిగా మారుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

వత్తాసు పలుకుతున్న అధికారులు

గంగారం ఎక్స్ రోడ్డు వద్ద దర్జాగా జరుగుతున్న సెటిల్మెంట్ల తతాంగాన్ని ఆపాల్సిన అధికారులు వారికే వత్తాసు పలుకుతూ అండగా నిలుస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఎక్స్ రోడ్డు కేంద్రంగా అక్రమ నిర్మాణాలకు సంబంధించి రెవెన్యూ,పంచాయితీరాజ్ శాఖల అధికారులు,ల్యాండ్ సెటల్మెంట్లకు సంబంధించి లా అండ్ ఆర్డర్ అధికారులు సహకరిస్తున్నారనే మాటలు గట్టిగా
వినబడుతున్నాయి.దీంతో ఎక్స్ రోడ్డు వద్ద చుట్టు ప్రక్కల ప్రాంతాలకు చెందిన బడా బాబులు తాము ఆడిందే ఆటగా పాడిందే పాటగా నడస్తుండగా అధికార యంత్రాంగం వంతు పాడుతున్న తీరు పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కాగా ప్రశ్నిస్తున్న కొందరు పత్రిక విలేకరులను అధికారులు,బడాబాబుల సంయుక్త విధానంతో గొంతును నొక్కే కుయుక్త ప్రయత్నాలు చేస్తున్నారనే బహిరంగా వాదనలు సైతం లేకపోలేదు.

సినీ ఫక్కీలో బంగారం చోరీ..

- పోలీసులకు చిక్కిన కారు డ్రైవర్
- మరో ఇద్దరు నిందితుల అరెస్ట్
- రూ. 1.58 వేల నగదు, రోల్డ్ గోల్డ్ ఉంగరం, గొలుసు, మూడు సెల్ ఫోన్ల స్వాధీనం

అక్షరదర్బార్, హన్మకొండ : యజమానిపై దాడిచేసి బంగారం ఆభరణాల దోపిడీకి యత్నించిన డ్రైవర్తో సహా ముగ్గురు నిందితులను సుబేదారి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి పోలీసులు లక్ష యాభై ఎనిమిది వేల రూపాయల నగదు, రోల్డ్ గోల్డ్ ఉంగరం, గొలుసు, మూడు సెల్ ఫోన్ల స్వాధీనం చేశారు. నిందితులు బైరి రాము, రావుల అరుణ్ కుమార్, ఒర్సు గణేష్ ను మీడియా ముందు ప్రవేశపెట్టారు. అరెస్ట్ కు సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. ప్రధాన నిందితుడు బైరి రాము కీర్తి రవీందర్ వద్ద కారు డ్రైవర్ చేరాడు. డ్రైవర్ గా చేరినప్పటి నుండి యజమాని ఒంటి మీద వున్న బంగారం ఆభరణాలపై కన్నుపడింది. ఇందుకోసం తన మిత్రులైన మిగితా ఇద్దరు నిందితులతో కల్సి బంగారు ఆభరణాలు కొట్టేసేందుకు ప్లాన్ వేశాడు. ఈనెల 13న రాత్రి బాధితుడు నిందితుడితో న్యూ శాయంపేట చెరువు కట్టపై ప్రయాణిస్తున్న సమయంలో పథకం ప్రకారం కారు ఆపి ఇద్దరు నిందితులు రవీందర్ ఒంటిపై వున్న 31 గ్రాముల బంగారం, సెల్ ఫోన్ ను దోచుకున్నారు. ఎవరికి అనుమానం రాకుండా కారు డ్రైవర్ అయిన ప్రధాన నిందితుడి ఒంటి మీద వున్న రోల్డ్ గోల్డ్ నగలు కూడా దోచుకున్నారు. రవీందర్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు కారు డ్రైవరే ప్రధాన నిందితుడిగా గుర్తించారు. అరెస్ట్ చేసి విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించడంతో పాటు అతడు ఇచ్చిన సమాచారం మేరకు మిగితా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏసీపీ దేవేందర్ రెడ్డి తెలిపారు.

ఇసుక లారీ, జేసీబీ సీజ్

- నలుగురిపై కేసు నమోదు

అక్షరదర్బార్, టేకుమట్ల: మండలంలోని కలికోటపల్లి వద్ద మానేరు వాగు నుంచి శుక్రవారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలించే ప్రయత్నంలో వాగులోకి వెళ్ళిన లారీ, జేసీబీని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పట్టుకుని స్టేషన్ కి తరలించారు. రెండు వాహనాలను సీజ్ చేసి లారీ డ్రైవర్ సిర్దార్, క్లీనర్ చంద్రకాంత్ బిలోలి, (నాందెడ్, మహరాష్ట్ర), జేసీబీ డ్రైవర్ యూసప్ ఖాన్, ఓనర్ కోటిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టేకుమట్ల ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్థానిక అవసరాలకు ట్రాక్టర్లలో పగలు ఇసుక తీసుకోవడం మినహా ఎవరైన ఇతర ప్రాంతాలకు లారీల్లో రాత్రిపూట ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మట్టి పరిమళం

భూమి సునీల్

భూమి చట్టాల నిపుణుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు

2 దశాబ్దాలకుపైగా అపార అనుభవం

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కమిటీలకు, నీతి ఆయోగ్
ల్యాండ్ టాస్క్ ఫోర్స్ నిపుణుల కమిటీకి న్యాయ సలహాలు

- గ్రామీణ పేదలకు ఉచితంగా సర్వీసులు
- కమ్యూనిటీ పారా లీగల్ కార్యక్రమంతో పది లక్షలకుపైగా పేద కుటుంబాలకు భూమిపై హక్కులు ..
- ధరణి కమిటీలో మెంబర్‌గా అత్యంత కీలక పాత్ర
- తాజాగా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా నియామకం
- అయ్యగారిపల్లి నుంచి హైదరాబాద్ దాకా స్ఫూర్తిదాయక ప్రస్థానం
- మేక సునీల్ కుమార్ పై అక్షర దర్బార్ ప్రత్యేక కథనం..

మేక సునీల్ కుమార్ ... ఈ పేరు చాలా మందికి తెలియకపోవచ్చు. కానీ, భూమి సునీల్ అంటే తెలుగు రాష్ట్రాల్లో తెలియని రాజకీయ నాయకులు, రెవెన్యూ అధికారులు ఉండరంటే ఆశ్చర్యం, అతిశ యోక్తి లేదు. అడ్వొకేట్ గా, ప్రత్యేకించి భూమి చట్టాల నిపుణుడిగా ఆయన దేశ వ్యాప్తంగా పేరుపొందారు. లీగల్ ఎంపవర్మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ (లీఫ్స్)కు అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. సాధన అకాడమీ ఆఫ్ ఇంపరేటివ్ లా అండ్ లైఫ్ స్కిల్స్ (సెయిల్స్) డైరెక్టర్ గా, గ్రామీణ న్యాయ సంస్థ అయిన ల్యాండ్ అండ్ అగ్రికల్చరల్ లాస్ ప్రాక్టీషనర్స్ (లాప్) వ్యవస్థాపకుడిగా, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా అనుబంధ ప్రొఫెసర్ గా, గ్రామీణ న్యాయపీఠం సభ్యుడిగా, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి కమిటీ మెంబర్ గా బహుళ పాత్రలు పోషిస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి సునీల్ రెండు దశాబ్దాలుగా భూమి, వ్యవసాయ చట్టాలు, ప్రభుత్వ పాలసీల ద్వారా చేసిన కృషితో విశేషానుభవం గడించారు. ఆటుపోట్ల ను ఎదుర్కొంటూ, ఆర్థిక సమస్యలు అధిగమిస్తూ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామం నుంచి హైదరాబాద్ దాకా సునీల్ సాగించిన ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం. మరెందరికో ఆదర్శప్రాయం.

గురువుల ప్రోత్సాహంతో..

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం అయ్యగారిపల్లి సునీల్ స్వగ్రామం. చిన్నతనం నుంచే చదువులో ముందుండే సునీల్ ప్రాథమిక విద్య కురవి మండలకేంద్రంలోని కృషి స్కూల్‌లో పూర్తయింది. నాలుగో తరగతిలో ఉండగానే గురువులు జానకిరాములు, చారిసార్ ప్రోత్సాహంతో జవహర్ నవోదయ పరీక్షకు హాజరై నాగార్జున్‌సాగర్‌లోని విద్యాలయంలో సీటు పొందారు. ఈ ఘటన సునీల్ జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. 2004లో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం నుంచి లా డిగ్రీ పొందిన సునీల్.. తెలంగాణ బార్ కౌన్సిల్‌లో అడ్వొకేట్‌గా నమోదు చేసుకున్నారు. 2004 నుంచి 2008 వరకు గ్రామీణాభివృద్ధిశాఖలో సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) రాష్ట్ర లీగల్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వినూత్నమైన, మొదటిసారి చేపట్టిన కమ్యూనిటీ పారా లీగల్ కార్యక్రమంతో పది లక్షలకు పైగా పేద కుటుంబాలు భూమిపై హక్కులు పొందడంలో సెర్ప్ లీగల్ కోఆర్డినేటర్‌గా ఆయన కీలక పాత్ర పోషించారు. దాదాపు రెండు దశాబ్దాలకుపైగా రైతులు, గ్రామీణ పేదల కోసం భూమి చట్టాల నిపుణుడిగా ఇతోధికంగా కృషి చేస్తున్నారు సునీల్.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సహకారం..

1999 నుంచి 2004 వరకు నల్సార్ లో న్యాయ విద్యార్థిగా సునీల్ .. 'శ్రేయ' అనే విద్యార్థుల గ్రూప్ ఒకటి ఏర్పాటు చేసి గ్రామీణ పేదలకు ఉచితంగా న్యాయ సర్వీసులు అందించేవారు. గ్రామ కోర్టులనే వినూత్న కాన్సెప్ట్ తో ఈ గ్రూపు నాలుగు గ్రామాల్లో భూమి వివాదాలు ప రిష్క రించ డంలో కీలకపాత్ర పోషించింది. సెర్ప్ కార్యక్రమం అయిన కమ్యూనిటీ పారాలీగల్ వ్యవస్థకు ఈ గ్రూప్ పునాది వేసింది. ఆయన కృషితో స్ఫూర్తి పొందిన వివిధ న్యాయ కళాశాలలకు చెందిన వందల మంది న్యాయ విద్యార్థులు భూమి హక్కుల విషయంలో పేదలు, గిరిజనులకు ఉచితంగా లీగల్ సర్వీసులు అందించడంలో భాగస్వాములయ్యారు. భూములను లీజుకు ఇచ్చే విషయంలో వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ భూమి కమిటీలకు, కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ ల్యాండ్ టాస్క్ ఫోర్స్ నిపుణుల కమిటీకి సునీల్ సహకారం అందించారు.

ఆ కార్యక్రమాలతో పాపులర్..

గ్రామీణాభివృద్ధి సంస్థ (ఆర్ డీఐ)లో 2008 నుంచి 2017 వరకూ దాదాపు తొమ్మిదేళ్లు భూమి చట్టాలు, విధానాల రాష్ట్ర డైరెక్టర్ గా ప నిచేశారు. జాతీయ డైరెక్టర్ గా విధులు నిర్వ హించారు. భూమి చట్టాల రచన, న్యాయపరంగా ప్రజల్లో చైతన్యం కల్పించడం, వివిధ రంగాల స్టేక్ హోల్డర్స్ కు శిక్షణ ఇవ్వడం, భూమి విషయంలో పలు వినూత్న చర్యలు చేపట్టడం ద్వారా ఎనలేని సేవలు అందించారు. భూమి హక్కులపై హెచ్ ఎంటీవీలో 2012 నుంచి 2013 వరకు టెలివిజన్ లైవ్ షోలో 'భూమికోసం' పేరిట నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమం, 2019 నుంచి ప్రతివారం నిర్వహిస్తున్న 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమాలు ప్రజల్లో బాగా పాపులర్ అయ్యాయి. వ్యవసాయ, గ్రామీణ చట్టాలపై టీశాట్ టీవీలో 90 వారాలపాలు మాట్లాడారు. టీశాట్ లో లైవ్ ఇన్ కార్యక్రమాల ద్వారా ప్రతివారం భూమి వ్యవహారాలపై రైతులకు సలహాలు ఇస్తుంటారు. ఈనాడు దినపత్రిక, తెలంగాణ రెవెన్యూ మాసపత్రికకు వ్యాసాలు రాస్తుంటారు. 'భూమికోసం', 'సాగున్యాయం' యూట్యూబ్ చానళ్ల ద్వారా విజ్ఞానాన్ని పంచేందుకు కృషి చేస్తున్నారు.

ఉచితంగా న్యాయ సర్వీసులు

హైదరాబాద్ లోని తన 'ల్యాండ్ లాయర్స్ చాంబర్స్ ' ద్వారా న్యాయవాద వృత్తిని ప్రాక్టీస్ చేస్తున్న భూమి సునీల్ .. 'ల్యాండ్ అండ్ అగ్రికల్చరల్ లా ప్రాక్టీషనర్స్ (లాప్) అనే గ్రామీణ న్యాయ సంస్థను ఏర్పాటు చేశారు. దీనికి హైదరాబాద్ తోపాటు వరంగల్ , గుంటూరులో కూడా కార్యాలయాలు ఉన్నాయి. ఈ కార్యాలయాల ద్వారా ఉచితంగా న్యాయ సేవలు అందిస్తున్నారు. అంతేగాక సాధన అకాడమీ ఆఫ్ ఇంపరేటివ్ లా అండ్ లైఫ్ స్కిల్స్ ను ఏర్పాటు చేసి.. న్యాయపరమైన విజ్ఞానాన్ని అందిస్తున్నారు. లీగల్ ఎంపవర్ మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ (లీఫ్స్) సంస్థను ప్రారంభించి రైతులకు ఉచితంగా న్యాయ సర్వీసులు అందిస్తున్నారు. తెలంగాణలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్స్ ఏర్పాటులో లీఫ్స్ కీలక పాత్ర పోషించింది. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో అనుబంధ ప్రొఫెసర్ గా వివిధ శిక్షణ, అకడమిక్ సంస్థలకు సునీల్ రిసోర్స్ పర్సన్ గా ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు..

ధరణి పోర్టల్ ప్రక్షాళనతోపాటు భూసమస్యల పరిష్కారానికి రేవంత్ సర్కార్ ప్రత్యేకంగా అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. కన్వీనర్ తోపాటు నలుగురు సభ్యులను నియమించింది. భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ కన్వీనర్ గా, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎం కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్ రేమండ్ పీటర్లతో పాటు సునీల్ కు స్థానం కల్పించారు. అంతేగాక ధరణి అధ్యయన కమిటీలో సునీల్ సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకున్న సర్కార్.. ఆయన సేవలను మరింతగా వినియోగించుకోవాలన్న లక్ష్యంతో తాజాగా ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా నియమించింది. కమిషన్ లో ఏడుగురి సభ్యుల్లో సునీల్ కు అవకాశం దక్కడంపై జిల్లావాసులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

ఇష్టారాజ్యం..!

- త్రైసిటీలో పుట్టగొడుగుల్లా ప్రైవేట్ క్లినిక్‌లు, ల్యాబ్‌లు, ఫిజియోథెరపీ సెంటర్లు ..
- ప్రభుత్వ అనుమతులు లేకుండానే యథేచ్ఛగా నిర్వహణ
- అర్హతలు లేకున్నా వైద్యులుగా చెలామణి
- వరంగల్‌లో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారుల తనిఖీలు
- శివనగర్‌లోని హెల్త్ లైన్ డయాగ్నోస్టిక్ సెంటర్, ఖిలా వరంగల్‌లో ఆర్ఎంపీ క్లినిక్ సీజ్

అక్షరదర్బార్, వరంగల్ : అనుమతులు, అర్హతలు అవసరంలేదు. దోపిడీయే లక్ష్యం అన్న తీరున నగరంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్, క్లినిక్‌లు, పాలీ క్లినిక్‌లు, డయోగ్నొసిస్ సెంటర్లు పేట్రేగిపోతున్నాయి. ప్రజల ప్రాణాలతోనూ చెలగాటమాడుతున్నాయి. త్రైసిటీలో నిబంధనలకు విరుద్ధంగా అనేక డయోగ్నస్టిక్ సెంటర్లు, క్లినిక్‌లు, పాలీ క్లినిక్‌లు, దవాఖానలు, ఫిజియోథెరపీ సెంటర్లు నిర్వహిస్తున్నారని ఇటీవల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అండతోనే ఈ అక్రమ దందా నడుస్తోందన్న విమర్శలు ఉన్నాయి. ఈక్రమంలోనే ఉన్నతాధికారులకూ ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో ఎట్టకేలకు స్పందించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు శనివారం వరంగల్ నగరంలో తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వ అనుమతులులేకుండా కొనసాగుతున్న పలు క్లినిక్‌లు, డయోగ్నొసిస్ సెంటర్లపై కొరడా ఝులిపించారు. వరంగల్ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో శివనగర్‌లోని హెల్త్ లైన్ డయాగ్నొస్టిక్ సెంటర్, ఖిలా వరంగల్‌లో ఆర్ఎంపీ క్లినిక్‌ను సీజ్ చేశారు. నిర్వాహకులు ఎలాంటి అర్హతలు, రిజిస్ట్రేషన్ లేకుండానే ఇష్టారాజ్యంగా క్లినిక్, డయోగ్నొస్టిక్ సెంటర్ నిర్వహిస్తుండటంతో అధికారులు వీస్తుపోయారు.

రిజిస్ట్రేషన్ లేకుంటే వేటు

ప్రైవేట్ హాస్పిటల్స్ , క్లినిక్‌లు, పాలీ క్లినిక్‌ల నిర్వాహకులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, లేకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ హెచ్‌రించ◌ారు. జిల్లాలోని అన్ని ఆయుర్వేద, యునాని, హోమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి దవాఖానలు, క్లినిక్‌లు కూడా విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలోని ప్రత్యేక బృందాలు ప్రతి క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్, హాస్పిటల్స్, ఆయుష్ సెంటర్లను కూడా తనిఖీలు చేస్తాయన్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని, వారు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. ఇంజెక్షన్లు, సెలైన్లు పెట్టరాదని, అల్లోపతీ వైద్యం చేయరాదని, మందులు నిల్వ చేయొద్దని అయన తెలిపారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

విదేశాల్లో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా ఎఫ్ఎంజీఈ టెస్టులో ఉతీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాతే దవాఖానల్లో వైద్యం చేయాలని డీఎంహెచ్‌వో తెలిపారు. ఆసుపత్రుల్లో, సెంటర్లలో వసూలు చేసే ఫీజుల వివరాలు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆ ప్రకారమే రోగుల నుండి చార్జీలు వసూలు చేయాలనీ, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్రత, సౌకర్యాల విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని డీఎంహెచ్‌వో ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎస్ఓ విజయలక్ష్మి, ఎల్డీ కంప్యూటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అక్రమార్కులపై వేటు

- నలుగురు పోలీసు అధికారుల సస్పెన్షన్
- ఉత్తర్వులు జారీచేసిన మల్టీ జోన్ వన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి
- కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కలకలం

అక్షరదర్బార్, ఆదిలాబాద్ : విధుల్లో అలసత్వం వహించిన.. అవినీతికి పాల్పడిన ఖాకీలపై తెలంగాణ ప్రభుత్వం కొరడా ఝులిపిస్తోంది. ఎంతటి వారినైనా వదలకుండా సస్పెండ్ చేస్తోంది. తాజాగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న నలుగురు పోలీసు అధికారులపై సస్పెన్షన్ వేసింది. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో గతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన డబ్ల్యూఎస్ఐ సోనియా, అదే పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ASI R. మను, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ ఉమేష్, రమేష్ సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ మేరకు మల్టీ జోన్ వన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహించిన సోనియా ఒక కేసు విషయంలో అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ చేపట్టిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు రిపోర్ట్ ఆధారంగా మల్టీ జోన్-1 ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఒకేసారి నలుగురు పోలీస్ అధికాఉరులపై వేటు పడటం డిపార్ట్‌మెంట్‌లో చర్చనీయాంశమైంది.

ప్రత్యేక యాప్..

- ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కోసం అందుబాటులోకి..
- హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్పు రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని, రాజకీయ పార్టీలు, ప్రాంతాలు అనే బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను సూచించారు. మంత్రి సూచనల ప్రకారం యాప్‌లో కొన్ని మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తామని, ఇందుకు కావలసిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించారు. ఇళ్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలని పొంగులేటి సూచించారు.

బంక్ బంద్

- జాడ లేని సంబంధిత అధికారులు
- నాలుగు నెలలుగా మూసివేత
- గతంలో పెట్రోల్ కు బదులు నీళ్లు వచ్చిన ఘటనలు

అక్షర దర్బార్, శాయంపేట : ఇండియన్ ఆయిల్ బంక్ నడపడం వల్ల లాస్ వస్తుందని గంగిరేని గూడెం గ్రామంలో ఉన్న ఇండియన్ ఆయిల్ బంక్ మూత పడి దాదాపుగా 4 నెలల కావస్తుంది.మండల కేంద్రము నుండి సుమారు12 కిలోమీటరు దూరంలో ఉన్న గంగిరేనిగూడెం గ్రామంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఉంది.ఈ బంక్ను ప్రారంభించి దాదాపుగా ఒక సంవత్సరం కాలం పైగా దాటుతుంది.గతంలో ఈ బంక్ లో పెట్రోల్ కి బదులు వాటర్ వస్తున్నాదని పెద్ద ఎత్తున వాహనదారులు ఆందోళన చెప్పట్టడం జరిగింది.ఈ బంక్ లో ఒక్కసారి పెట్రోల్ మరియు డీజిల్ అయిపోతే మళ్ళీ బంక్ లో పెట్రోల్ మరియు డీజిల్ ఉండాలంటే కనీసం పదిహేను రోజుల టైమ్ పడుతుందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.ఈ బంక్ మీద వాహనదారులు దాదాపుగా 8 నుండి 10 గ్రామాల ప్రజల వాహనదారులు అదారపడుతున్నారు.గత నాలుగు నెలలుగా ఈ బంక్ నడవకపోవడం వల్ల పెట్రోల్ మరియు డీజిల్ కోసం ప్రైవేట్ వ్యాపారస్తుల దగ్గరికి వెళ్ళసి వస్తుంది.వాళ్లు మరింత దరలు పెంచి సామాన్యులపై వారి బతుకులను చీల్చి చెండా డుతున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫుల్ ట్యాంక్ పై 20వేలు లాభం

ఈ ఇండియన్ ఆయిల్ బంక్ మీద దాదాపుగా ఒక్క ఫుల్ ట్యాంక్ మాత్రమే సెల్ అవుతుందని ఒక్క ట్యాంక్ పై 20వెలు మాత్రమే లాభం వస్తున్నాదని తద్వారా బంక్ లో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని బంక్ యజమాని తెలియజేయడం జరిగింది.

జాడలేని అధికారులు

గత నాలుగు నెలలుగా ఇండియన్ ఆయిల్ బంక్ మూటపడటంతో సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇండియన్ ఆయిల్ బంక్ నడ్పించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

ఫిబ్రవరి 12 నుంచి మినీ మేడారం

నాలుగు రోజులపాటు జాతర

అక్షరదర్బార్, ములుగు: తాడ్వాయి మండలం మేడారంలో మినీ జాతర తేదీలను ఖరారు చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుండి 15 వరకు నాలుగు రోజులపాటు జాతర జరగనుంది. ఈమేరకు శనివారం మేడారంలో సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు సమావేశమై మినీ మేడారం జాతర తేదీలను నిర్ణయించారు. ఫిబ్రవరి 12 (బుధవారం) నుండి 15 వరకు నాలుగు రోజులపాటు వైభవంగా జాతరను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకోవాలని వడ్డెలు కోరారు.



త్వరలో మరిన్ని చేరికలు

- కొత్త, పాత కలయికతో పార్టీలో కొంత ఇబ్బందులు
- మంత్రివర్గ విస్తరణ అధిష్ఠానం, సీఎం చేతుల్లో..
- కొండాసురేఖ అలా మాట్లాడి ఉండ కూడదు
- తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

అక్షరదర్బార్, హైదరాబాద్: కాంగ్రెస్‌లో చేరికలు ఆగలేదని, త్వరలోనే మరిన్ని చేరికలుంటాయని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కొత్త, పాత కలయికతో పార్టీలో కొత్త ఇబ్బందులు వచ్చాయని, వాటిని సర్దుబాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కేటీఆర్‌తో సన్నిహితంగా ఇన్ అండ్ ఔట్ ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ శనివారం మీడియాతో మాట్లాడారు. జీవన్ రెడ్డి అనుచరుడి హత్యపై విచారణ చేయాలని సీఎం కార్యాలయం నుంచి ఆదేశాలు ఇచ్చారన్నారు. మంత్రివర్గ విస్తరణ అధిష్ఠానం, సీఎం చేతుల్లో ఉందని తెలిపారు. టెక్నికల్ ఇష్యూస్ ఉన్నాయని, అందుకే చేరినట్లు అధికారికంగా ప్రకటించడంలేదన్నారు. పొంగులేటి పొలిటికల్ బాంబ్‌లపై నేను ఎదురుచూస్తున్నా. కొండాసురేఖ వ్యక్తుల పేర్లు తీసుకోని మాట్లాడి ఉండకూడదు, సబబు కాదు. ఎప్పటిదో పాత ఆడియా క్లిప్ లీక్ చేశారు. ఆమెను ట్రోల్ చేసిన బాధలో, ఆక్రోశంలో ఆమె అలా మాట్లాడారు'' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

కేసీఆర్, కేటీఆర్ కు పదేళ్ల శిక్ష కూడా తక్కువే..

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లుకాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని అన్నారు. కాళేశ్వరం మతలబు ఏంటి ? అని ప్రశ్నించారు. అంత వ్యయం పెట్టి కట్టాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు చాలా తక్కువధరకే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్లలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగింది. వయనాడులో జరిగిన విధ్వంసం తెలంగాణలో జరగకూడదనే యుద్ధప్రాతిపదికన మూసీ ప్రక్షాళన చేపట్టాం. విడతల వారిగానే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం.హైడ్రాతో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. పేద, మధ్యతరగతి వారికి అన్యాయం కలగకుండా చర్యలు ఉంటాయని మహేశ్‌కుమార్ అన్నారు.

ఇంటి వద్దకే ఆర్టీసీ కార్గో సేవలు!

- హైదరాబాద్ లో పైలట్ ప్రాజెక్ట్‌గా పార్శిళ్ల హోం డెలివరీ
- రేపటి నుంచి ప్రారంభం
- త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా హోం డెలివరీ సేవలు: మంత్రి పొన్నం

అక్షరదర్బార్, హైదరాబాద్: తమ ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పెంచుకునేందుకు గాను లాజిస్టిక్స్(కార్గో) సేవలను టీజీఎస్‌ఆర్టీసీ మరింతగా విస్తరిస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందులో భాగంగానే రాజధాని హైదరాబాద్ లో వేగవంతమైన సేవలను అందించేందుకు హోం డెలివరీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం (ఈ నెల 27) నుంచి హైదరాబాద్ లోని 31 ప్రాంతాల నుంచి హోం డెలివరీ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. టీజీఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్స్ సెంటర్స్ నుంచి హైదరాబాద్ లో ఎక్కడికైనా హోం డెలివరీ చేయవచ్చని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంటి నుంచి ఇంటి వరకు సేవలు అందించేలా లాజిస్టిక్స్ విభాగాన్ని టీజీఎస్‌ఆర్టీసీ అభివృద్ధి చేస్తోందని తెలిపారు. ప్రజలందరూ హోం డెలివరీ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని వినియోగదారులను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

- పార్శిళ్ల హోం డెలివరీ చార్జీలివే

- 0 నుంచి 1 కేజీ పార్శిల్ కు రూ.50
- 1.01నుంచి 5 కేజీల కు రూ.60
- 5.01 నుంచి 10 కేజీల కు రూ.65
- 10.1 నుంచి 20 కేజీల కు రూ.70
- 20.1 నుంచి 30 కేజీల కు రూ.75
- 30.1 కేజీలు దాటితే..

పైన పేర్కొన్న స్లాబ్ ల ఆధారంగా ధరలు ఉంటాయి.

బాధిత కుటుంబానికి పుట్ట మధుకర్ పరామర్శ..

పరామర్శిస్తున్న పుట్ట మధుకర్

అక్షర దర్బార్,మహాదేవపూర్:మండలంలోని అన్నారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాధురి శ్రీనివాస్ దశదినకర్మలో మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ పాల్గొన్నారు. మృతుని ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు వారి కుటుంబాన్ని ఓదార్చి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు. మండల నాయకులు ఆన్కారి ప్రకాష్, మల్లారెడ్డి, గోపి తో పాటు పలువురు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న ఆర్యవైశ్యులు

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన అంచూరి ప్రదీప్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఆయన కుటుంబ సభ్యులను వరంగల్, పరకాల ఆర్యవైశ్య ప్రముఖుల, ఎరువుల డీలర్లు, వైశ్య సోదరుల పరామర్శించి, రూ.3.39 లక్షల ఆర్థిక సాయం ఆయన భార్య ప్రియాంకకు అందజేశారు. కార్యక్రమంలో తమ్మిషెట్టి వెంకటేశ్వర్లు, సూర్యదేవర సదానందం, శ్రీరాం రవీందర్, యర్ర లక్ష్మణ్, పాత రవీందర్, దేవ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకుంటున్న రుక్సానా మొహమ్మద్

రుక్సానా మొహమ్మద్ కు ఓయూ డాక్టరేట్

అక్షర దర్బార్, భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న రుక్సానా మొహమ్మద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి కామర్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డు ప్రొఫెసర్ శంకరయ్య పర్యవేక్షణలో "కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ అకౌంటింగ్ ప్రాక్టీసెస్ ఏ స్టడీ ఇన్ సెలెక్ట్ కంపెనీస్" అనే అంశంపై పరిశోధన చేసి ఉత్తీర్ణురాలైనందున ఉస్మానియా యూనివర్సిటీ రుక్సానా మొహమ్మద్ కు కామర్స్ విభాగం లో డాక్టరేట్ అందజేసింది. పరిశోధనలో పర్యావరణ హితం కోసం పర్యావరణంకి కార్పొరేషన్ కంపెనీలు తీసుకుంటున్న చర్యలను తెలియజేస్తూ భవిష్యత్ లో పర్యావరణ పరిరక్షణకు కంపెనీలు నిర్వర్తించాల్సిన చర్యల్ని సలహాలుగా అందించారు. ఈ నెల 25 వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం లో జరిగిన మౌఖిక పరీక్షలో ఉత్తీర్ణురాలైనందున కామర్స్ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. 5 సంవత్సరాలు కృషి చేసి డాక్టరేట్ అవార్డు అందుకున్న డాక్టర్ రుక్సానా మొహమ్మద్ ను చైర్మెన్ తో పాటు, డిపార్ట్మెంట్ హెడ్, కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తోటి అధ్యాపకులు అభినందించారు. పారిశ్రామిక అభివృద్ధి అతివేగంగా జరుగుతున్న నేటి సమాజంలో పర్యావరణ హితం కోసం ఇలాంటి పరిశోధనలు ఎంతో ఉపకరిస్తాయని సమావేశానికి హాజరయిన పలువురు ప్రొఫెసర్లు అభిప్రాయపడ్డారు.

క్రీడల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్

అక్షర దర్బార్, దుగ్గొండి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గిర్నిబావి మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి ఓదెల మల్లయ్య అన్నారు. శనివారం పాఠశాలలో ఇటీవల జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ లో రాణించి పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నుండి 35 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొనగా పాఠశాల చెందిన. యస్.ప్రణయ్ 100మీటర్స్, 200మీటర్స్ రన్నింగ్, లాంగ్ జంప్ విభాగంలో ప్రథమ బహుమతులు, రిలే తృతీయ బహుమతి జి.దినేష్, కే.సాయి మోక్షజ్ఞ లు టెన్నికాయిట్ విభాగంలో ద్వితీయ బహుమతి, ఎస్.వేణు కుమార్ డిస్క్ విభాగంలో ద్వితీయ బహుమతులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు పాఠశాల విద్యార్థులు యస్.ప్రణయ్, యస్.వేణు కుమార్,బి.భరత్ నాయక్, యస్.నాగరాజులు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎ.టి.పి.మానస డిప్యూటీ వార్డెన్ శ్రీలత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రత్యేకాధికారి ఓదెల మల్లయ్య

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు: మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని అమ్మాపురం, హరిపిరాల గ్రామాల్లోని పెద్దచెరువులలో మత్స్యశాఖ అధికారులతో కలిసి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత చేప పిల్లలను ఎమ్మెల్యే చెరువులో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అర్హులైన ముదిరాజ్ లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, అమ్మాపురం చెరువులో 50వేలు, హరిపిరాల చెరువులో లక్షా 25 వేల చేప పిల్లలను వదిలినట్టు తెలిపారు. సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధికారి బి.వీరన్న, ఏఎంసి చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొడుగు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ వెంకటనారాయణగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిరంజన్ రెడ్డి, మామిడాల తిరుపతిరెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, విక్రం రెడ్డి, శ్రావణ్ కుమార్, వరప్రసాద్, కిషన్ యాదవ్, చెవిటి సధాకర్, కిషన్ రెడ్డి, జగన్, తోట అశోక్, ముదిరాజ్ నాయకులు ముత్తయ్య, దశరథం, సైదులు, శ్రీనివాస్, ఉపేందర్, యాదగిరి, బాలయ్య, లక్ష్మయ్య, సోమయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూపతి ఎల్లాగౌడ్, మాచర్ల రమేష్ గౌడ్, బచ్చలి ఎల్లయ్యతో పాటు సుమారు 25 మంది నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సమావేశంలో పాల్గొన్న చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

అక్రిడిటేషన్ కార్డుల మంజూరుపై చర్చ

- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన భేటీ
- మార్గదర్శకాలపై సభ్యుల కసరత్తు

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు అవసరమైన విధివిధానాలు, మార్గదర్శకాలు రూపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ శనివారం బూర్గుల రామకృష్ణా రావు భవన్‌లో తొలిసారి సమావేశమైంది. మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులు ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే శ్రీనివాస్, సియాసత్ న్యూస్ ఎడిటర్, ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్, హిందూ పొలిటికల్ ఎడిటర్ ఆర్ రవికాంత్ రెడ్డి, సీనియర్ ఫోటో జర్నలిస్ట్ నరహరి, సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ డీఎస్ జగన్ పాల్గొన్నారు. సమావేశంలో హైకోర్టు తీర్పులు, నూతన మార్గదర్శకాలు, వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న అక్రిడిటేషన్ కమిటీ నిబంధనలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ఇతర మీడియాకు అక్రిడిటేషన్ల అంశాలపై చర్చించారు. నూతన మార్గదర్శకాలపై జర్నలిస్టు యూనియన్లు/ అసోసియేషన్లు, ప్రెస్ క్లబ్బులు, వ్యక్తుల నుండి ప్రత్యేక కమిటీకి రాతపూర్వకమైన సలహాలు, సూచనలను ఆహ్వానించింది. నవంబర్ 15లోగా వాటిని సమాచార పౌర సంబంధాలశాఖ, జాయింట్ డైరెక్టర్ (ఎంఆర్) కు అందజేయాల్సిందిగా కోరింది.

పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

అక్షర దర్బార్,భూపాలపల్లి:: విద్యార్థులకు పెండింగు స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణమే నిధులను విడుదల చేయాలని కోరారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస నరేష్ ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమిటీ కార్యదర్శి కామ్రేడ్ నిఖిల్ ఎస్ఎఫ్ఐ సంఘమిత్ర డిగ్రీ కళాశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఏబీవీపీ ఆధ్వర్యంలో..

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ఏబీవీపీ నగర కార్యదర్శి పేట సాయి డిమాండ్ చేశారు. సంవత్సరాల కాలంగా ప్రభుత్వాలు కళాశాలలకు ఫీజ్ రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడంతో కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేయడం లేదని కళాశాలలు సైతం మూతపడే స్థాయికి చేరుకున్నాయని అన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాయని కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాజేష్, అజయ్, అరుణ్, ప్రకాష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో హైకోర్టు జడ్జి పూజలు

అక్షర దర్బార్,మహాదేవపూర్: పవిత్ర పుణ్యక్షేత్రమైన కాలేశ్వరం ముక్తీశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జ్ బి వి వేణుగోపాల్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గోపురం వద్ద నుండి ఆలయ పూజారులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామికి

అభిషేకం పార్వతి అమ్మవారి ఆలయంలో అర్చన చేశారు. అనంతరం ఆలయ సూపర్డెంట్ బుర్రి శ్రీనివాస్ స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించగా ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

బస్సు సర్వీసు ప్రారంభం

అక్షర దర్బార్, పరకాల : పరకాల డిపో నుండి కాలేశ్వరం నుండి గుంటూరు వరకు వయా పరకాల మీదుగా కొత్త ఆర్టీసీ డీలక్స్ బస్సులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. స్వయంగా ఎమ్మెల్యే పరకాల బస్టాండ్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు బస్సును నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం అని అన్నారు.

విద్యార్థుల చేతుల్లోనే సమాజ భవిష్యత్

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట: విద్యార్థుల చేతుల్లోని సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో నూతన విద్యార్థుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈవేడుకలకు దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు అధ్యాపకుల కృషితో కళాశాల స్వయం ప్రతిపత్తిని పొందిందని, కళాశాల అభివృద్ధికి గతంలో కృషి చేశామని ప్రస్తుతం రూ.20 లక్షల వ్యయంతో నూతన తరగతి గదుల నిర్మాణం జరిగిందని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం 20 నుండి 25 కంప్యూటర్ సిస్టమ్స్ ఏర్పాటు చేసి డిగ్రీ పూర్తయిన వెంటనే స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని రచించిన ఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరించారు. వరంగల్ లోని కిట్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన క్విజ్ లిటరేచర్ కాంపిటీషన్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినులకు ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి